ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ.07-07-2025 సమయం 13.10 గంటలు

ముఖ్యాంశాలు

**1.** వచ్చే శాసనసభ ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు ఇప్పించే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు.

**2.** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ పేదవాడికి అందేలా కృషి చేస్తానని ఎస్సీ, ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చెప్పారు.

3. ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం పెరగడంతో రాష్ట్రంలోని పలు రిజర్వాయర్లలో నీరు చేరుకుంటోంది.

4. రాష్ట్రంలో రాగల రెండు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

**CM REVANTH REDDY VANAMAHOTSAVAM**

వచ్చే శాసనసభ ఎన్నికల్లో మహిళలకు 60 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. త్వరలో అసెంబ్లీ ఎన్నికల్లలో మహిళా రిజర్వేషన్ అమలవుతుందని ఆయన అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్ర నగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఈరోజు ఆయన వన మహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ ఏడాది 18 కోట్ల మొక్కలు నాటాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని.... ప్రతి ఇంట్లో మహిళలు మొక్కలు నాటి, వాటిని పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షించాలని

ముఖ్యమంత్రి కోరారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి ప్రకృతిని రక్షించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో తమ ప్రభఉత్వం మహిళలను ప్రోత్సహిస్తూ ముందుకు వెళ్తోందని చెబుతూ... మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని.... పెద్ద పెద్ద కార్పొరేట్ కంపెనీల్లో.. వారితో ఇందిరా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేయించామని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు.

DESK

**అడ్లూరి లక్ష్మణ్ - జగిత్యాల జిల్లా**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతీ పేదవాడికి అందేలా తన వంతు కృషి చేస్తానని ఎస్సీ , ఎస్టీ మైనారిటీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ చెప్పారు. ఈరోజు ఆయన జగిత్యాల జిల్లా లోని , బుగ్గారం మండలానికి చెందిన దివ్యాంగులకు ఉచిత బ్యాటరీ సైకి ళ్లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులకు ఉచితంగా అందజేస్తున్న ప్రత్యేక రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు.

పీటీసీ, జగిత్యాల

**వరంగల్ గవర్నర్ స్నాతకోత్సవం**

కాకతీయ యూనివర్సిటీలో ఈరోజు ఉదయం జరిగిన 23వ స్నాతకోత్సవ వేడుకకు రాష్ట్ర గవర్నర్, యూనివర్సిటీల కులపతి జిష్ణు దేవ్ వర్మ హాజరయ్యారు. అంతకుముందు ఆయన వరంగల్ లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీని సందర్శించారు. కాకతీయ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఈరోజు నిర్వహిస్తున్న కార్యక్రమంలో ఆయన యూనివర్సిటీలో డిగ్రీలు పొందిన విద్యార్థులకు పట్టాలు ప్రధానం చేయనున్నారు. విశ్వ విద్యాలయం

అందిస్తున్న ఎనిమిది కేటగిరీలలో 2015 నుంచి 2021 వరకు డిగ్రీ పీజీ కోర్సులలో 564 మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించగా , వారికి గవర్నర్ ఈ స్నాతకోత్సవంలో బంగారు పతకాలు , కాకతీయ యూనివర్సిటీలో పీహెచ్ డీలు పూర్తి చేసిన 387 మందికి పట్టాలను అందిస్తున్నారు.

పిటిసి, వరంగల్

**వాకిటి శ్రీహరి, పొన్నం - కరీంనగర్**

కరీంనగర్ ఓల్డ్ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన నూతన భవనాన్ని రాష్ట్ర పశు సంవర్ధక , క్రీడా, యువజన, మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి , రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఈరోజు ఉదయం ప్రారంభించారు. అనంతరం వారిద్దరు అంబేద్కర్ స్టేడియంకు చేరుకుని , ఇండోర్ స్టేడియంతో పాటు వాకింగ్ ట్రాక్ ను పరిశీలించారు. స్థానిక క్రీడాకారులను అడిగి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంత్రికి అందజేశారు.

పిటిసి, కరీంనగర్

**పిఎం కిసాన్ సమ్మాన్ నిధి**

ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా వచ్చే డబ్బులు తమకు పంట పెట్టుబడులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని రాజన్న సిరిసిల్ల జిల్లా , తంగళ్లపల్లి మండలం లోని , మండేపల్లి గ్రామ రైతు ఆసాని మల్లారెడ్డి చెప్పారు. పిఎం కిసాన్ సమ్మాన్ నిధి గురించి ఆయన ఆకాశవాణితో మాట్లాడుతూ....

**బైట్ ... రైతు ఆసాని మల్లారెడ్డి**

పిటిసి, రాజన్న సిరిసిల్ల

**చెంచులకు 'ఇందరమ్మ 'ఇండ్లు**

నాగర్ కర్నూల్  జిల్లా, అచ్చంపేట నియోజకవర్గం మున్న నూర్ లో చెంచులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఈరోజు అందజేశారు. రాష్ట్రంలోని ఉట్నూరు భద్రాచలం మున్ననూర్ ఏటూరు నాగారం నాలుగు సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ (ఐటిడిఎ)ల పరిధిలోని  21 నియోజకవర్గాలలో సచ్యురేషన్ పద్ధతిలో   13 వేల 266   చెంచు కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర ప్రభుత్వం మజూరు చేయనుంది.
పిఎన్

BREAK

ఆకాశావాణి ప్రాంతీయ వార్తలు వింటున్నారు. మరిన్ని Updates కోసం హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం "ఎక్స్"  handle @ airnews_hyd ని ఫాలో అవండి.  AIR News Hyderabad YouTube Channel కి సబ్ స్క్రైబ్ చేయండి.

SANGAREDDY PTC

సంగారెడ్డి జిల్లా పాశమైలారం సిగాచి పరిశ్రమలో పేలుడు ఘటనలో సహాయక చర్యలు   8వ రోజుకు చేరుకున్నాయి. పిలుడు ఘటనలో ఇప్పటివరకు  42 మంది మృతి చెందారు. ఇంకా లభించని 8 మంది ఆచూకీ లభించాల్సి ఉంది. ఇలా భవన్ వద్ద  8 మంది కార్మికుల ఆచూకీ కోసం కుటుంబాలు ఎదురుచూస్తున్నాయి.   18  మంది క్షతగాత్రులు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ప్రమాద  సమయంలో  సమయంలో 143 మంది ఉండగా  61 మంది పొందుతున్నారు. ప్రాణాలతో సురక్షితంగా బయట పడ్డారు.
పిటిసి, సంగారెడ్డి

**AMARNATH YATRA**

వార్షిక అమర్నాథ్ యాత్ర కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య కొనసాగుతోంది 8 వేల 605 మంది యాత్రికులతో కూడిన 6వ బృందం ఈ ఉదయం భగవతీ నగర్ యాత్రి నివాస్ బేస్ క్యాంప్ నుంచి కాశ్మీర్ లోయలో ఉన్న పవిత్ర గుహాలయానికి బయలుదేరింది 372 వాహనాల్లో ఈ తెల్లవారుజామున ఈ యాత్రికులు బయలుదేరారు. వారిలో 6 వేల 486 మంది పురుషులు, 1826 మంది మహిళలు 42 మంది పిల్లలు 216 మంది సాధువులు 35 మంది సాత్వీలు ఉన్నారు.

**NSD**

**SSLM WATER LEVELS**

ఎగువ ప్రాంతాల నుంచి వరద ప్రవాహం పెరగడంతో రాష్ట్రంలోని పలు రిజర్వాయర్లలో నీరు చేరుకుంటోంది. ఎగువున కురిసిన భారీ వర్షాలతో శ్రీశైలం జలాశయంలోకి వరద నీరువచ్చి చేరటంతో జలాయం నీటి మట్టం గరిష్ఠ స్థాయికి చేరుకొంది. జూరాల ... సుంకేశుల నుంచి వరద నీటి ఉధృతి కొనసాగుతోంది. ఈ రెండు ప్రాజెక్టుల నుంచి శ్రీశైలంకు 1 లక్ష 88 వేల క్యూసెక్కుల భారీ ఇన్ ఫ్లో వస్తోంది. శ్రీశైలం ప్రాజెక్టు గరిష్ఠ నీటి మట్టం 885 అడుగులకు గాను....ప్రస్తుతం 880 అడుగులకు చేరుకుంది. 215 TMCలకు నీటి నిల్వలకు గాను ప్రస్తుతం 190 TMC లకు నీరు జలాశయంలో ఉంది. అధికారులు కుడి, ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రాల ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నారు.

పిటిసి, నాగర్‌కర్నూల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:**

ఆధార్ కార్డులో సవరణలు చేసుకునేందుకు భద్రాద్రీ కొత్తగూడెం జిల్లాలో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న మెగా ఆధార్ క్యాంపును జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఆధార్ క్యాంపులో ప్రత్యేకంగా 5 నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు బయోమెట్రిక్ వివరాలు తప్పనిసరిగా తెలపాలని కలెక్టర్ కోరారు.

**సౌండ్ బైట్ ... కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

పిటిసి, భద్రాద్రి కొత్తగూడెం

**వర్షాలు**

రాష్ట్రంలో రాగల రెండు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఈరోజు ఆదిలాబాద్ , ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వానలు పడతాయని , కొన్ని చోట్లా ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ సందర్భంగా ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. రేపుకూడా పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆదిలాబాద్ , నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఆ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. ఇక పెద్దపల్లి , భూపాలపల్లి, జగిత్యాల, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. ఆ జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది.

డెస్క్

**ప్రత్యేక రైళ్ళు :**

ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా పలు ప్రాంతాలకు 48 ప్రత్యేక రైళ్ళను నడుపుతున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. జూలై నుంచి సెప్టెంబర్ 30 వరకు వివిధ రోజులలో ఈ ప్రత్యేక రైళ్ళు అందుబాటులో ఉంటాయి. తిరుపతి-హిస్సార్ మధ్య బుధ , ఆది వారాల్లో 12 రైళ్ళు , కాచిగూడ-తిరుపతి మధ్య గురు, శుక్ర వారాల్లో 8 రైళ్ళు, నర్సాపూర్ – తిరువణ్ణామలై మధ్య బుధ, గురు వారాల్లో 16 రైళ్ళు రాకపోకలు సాగించనున్నాయి.

డెస్క్

CLOSING ANNOUNCEMENT

ఆకాశవాణి ప్రాంతీయ వార్తలు ఇంతటితో సమాప్తం.. తిరిగి సాయంత్రం 6 గంటల 10 నిమిషాలకు ప్రాంతీయ వార్తలు వింటారు.